తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

సాక్షి నెట్‌వర్క్: హుజూరాబాద్, చొప్పదండి, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో గురువారం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం, తెలంగాణ పోరులో మహిళల వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు ఐలమ్మ అని పలువురు కొనియాడారు. ఈసందర్భంగా రజక సంఘంతోపాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి ఐలమ్మ విగ్రహం, చిత్రపటాలకు నివాళి అర్పించారు. నేటి మహిళలు ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఐలమ్మ దేశవ్యాప్తంగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. యువత ఐలమ్మ స్ఫూర్తిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రామడుగు: వెలిచాలలో ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తదితరులు


హుజూరాబాద్‌లో కేక్ కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, కౌన్సిలర్లు, నాయకులు


జమ్మికుంటలో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, రజక సంఘం నాయకులు


గంగాధర: బూర్గుపల్లిలో నివాళి అలర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు


గన్నేరువరంలో కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్ నరేందర్, నాయకులు



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీఎస్‌ఆర్ డిగ్రీ కాలేజీ అధ్యాపక బృందం


చిగురుమామిడి: రేకొండలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


శంకరపట్నం: కేశవపట్నంలో ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అధికారులు, నాయకులు


మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో


జమ్మికుంట: మండలంలోని మడిపల్లి పెద్దచెరువు కట్ట వద్ద రోడ్డు వర్షాలకు కోతకు గురైంది. జమ్మికుంట, కమాలాపూర్ మండలాలకు వాహనాలు, ప్రయాణికులు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. రాత్రివేళ ఆదమరిస్తే ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. ఏడాదిగా మరమ్మతు చేపట్టడంలేదని ప్రయాణికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
బాపురెడ్డి, డిప్యూటీ ఇంజినీర్ హుజూరాబాద్ : 94408 18421

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

క్లుప్తంగా

భాషా సామర్థ్యాలు పెంపొందించాలి

సైదాపూర్: విద్యార్థుల్లో భాషా సామర్థ్యాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో జనార్దనరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో విద్యావనరుల కేంద్రంలో హెచ్‌ఎంల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, అన్ని రంగాల్లో ఎదిగేలా చేయాలని సూచించారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కె శ్రీనివాస్‌రెడ్డి, నోడల్ అధికారి రవీంద్రాచారి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్,సీఆర్పీలు పాల్గొన్నారు.

టీచర్ల ఆందోళన



ఎమ్మార్సీ ఎదుట ఆందోళన చేస్తున్న టీచర్లు

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 25తో ప్రాథమిక పాఠశాలలు కనుమరుగవుతాయని ఉపాధ్యాయ సంఘాల ఆర్గనైజర్స్ గుడిమిల్ల బలరాం, దబ్బెట రవీందర్, ఎండీ రజాక్‌పాషా, వీరస్వామి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల ప్రైమరీ స్కూల్ టీచర్లు ఆందోళన నిర్వహించారు. జీవో తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాగరాజు,శ్యామ్, శ్రీనివాస్, సరిత, విజయ్‌కుమార్, సాంబయ్య టీచర్లు పాల్గొన్నారు.

కొత్త అంశాలు నేర్చుకోవాలి

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు కొత్త అంశాలను నేర్చుకుంటూ వాటిపై పట్టు సాధిస్తేనే అద్భుతమైన భవిష్యత్ ఉంటుందని ప్రముఖ శిక్షకుడు వేముగంటి రమేశ్ అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణ శిబిరం ముగింపులో మాట్లాడారు.

సస్య రక్షణలతో దిగుబడి

రామడుగు: పత్తి పంటలో రైతులు ముందస్తు సస్యరక్షణ చర్యలు చేపట్టినప్పుడే మంచి దిగుబడి సాధించుకోవచ్చని రాశి స్విఫ్ట్ కంపెనీ ఆర్‌బీఎం ప్రదీప్‌కుమార్ సూచించారు. రుద్రారంలో గురువారం రైతు నాగం మోహన్ పత్తి చేలో రైతు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.

అధికారుల విచారణ

శంకరపట్నం: మండలంలోని అర్కండ్ల గ్రామ శివారులో నిర్మిస్తున్న రైస్‌మిల్‌కు విద్యుత్ కనెక్షన్‌పై ట్రాన్స్‌కో అధికారులు గురువారం విచారణ చేశారు.

శిక్షణ శిబిరం

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం నీటి నాణ్యత పరిశీలన, పరీక్షల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రైతులకు అవగాహన

హుజూరాబాద్‌రూరల్ : కనుకులగిద్దె రైతువేదికలో శుక్రవారం గోఆధారిత సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గో సంరక్షక్ సేవా సమితి ప్రతినిధి ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గోవు ఆధారిత వ్యవసాయంతో గోవుల సంతతి పెరగడంతో పాటు నేల, పంట ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

హుజూరాబాద్‌లో వైద్యాధికారులు, సిబ్బంది ర్యాలీ

హుజూరాబాద్: సుఖవ్యాధులతో బాధపడేవారు హెచ్‌ఐవీ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ డీపీఎం సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రి ఐసీటీసీ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, సుఖవ్యాధులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఏరియా హాస్పిటల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నర్సింగ్, ల్యాబ్ స్టూడెంట్స్, విద్యార్థులతో ఎయిడ్స్ నివారణపై నినాదాలు చేస్తూ పాటల రూపంలో కరపత్రాలు, ప్లకార్డులు ప్రదర్శించారు. హెచ్‌ఐవీతో బాధపడే ప్రతి ఒక్కరూ విధిగా ఏఆర్‌టీ మందులు వాడాలని, హుజూరాబాద్ ఏరియా హాస్పిటల్‌లో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, ఆర్‌ఎంఓ సుధాకర్‌రావు, డాక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఐసీటీసీ సూపర్‌వైజర్ పీఆర్ శ్రీనివాస్, ఐసీటీఎస్ కౌన్సిలర్ బి.సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ జీ.ప్రశాంత్, దేవేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, సులోచన, ఉమ, రవీందర్, భాస్కర్, శంకర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందాం


రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఓదెల్‌కుమార్ అధ్యక్షతన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నివారణపై గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందామని నినాదాలు చేశారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ప్లాస్టిక్, చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్రం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఈ.రవి, ఎల్ రవీందర్, అధ్యాపకులు రాజ్‌కుమార్, ఉమాకిరణ్, కిరణ్‌కుమార్, రవిప్రకాశ్, శ్రీనివాస్, అరుణ్‌రాజ్, శ్రీనివాస్, సాయి, శ్రీకాంత్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసకావొద్దు

చొప్పదండి: విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసకావొద్దని, క్రమశిక్షణతో సన్మార్గంలో పయనించాలని ఆంటీ నార్కొటిక్ బ్యూరో ఏసీపీ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని రుక్మాపూర్ శివారు సైనిక శిక్షణ పాఠశాలలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణ, అనర్థాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. నేరాలకు పాలపడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పలు లఘు చిత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో చొప్పదండి సీఐ ప్రకాశ్‌గౌడ్, కల్నల్ కేసీరెడ్డి, ప్రిన్సిపాల్ కాళహస్తి, ఎస్‌ఐ అనూష, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీపీ కృష్ణమూర్తి


హుజూరాబాద్: మందులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, తదితరులు


చిగురుమామిడి: సుందరగిరిలో ఆరోగ్య కార్డులు, సేఫ్టీ కిట్‌లు అందిస్తున్న తహసీల్దార్ రమేశ్

వైద్య శిబిరాలు

హుజూరాబాద్: మున్సిపల్ పారిశుధ్య, నీటి సరఫరా కార్మికులు, కార్యాలయ సిబ్బందికి గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కొలిపాక శ్రీనివాస్, కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు, డాక్టర్ జరీనా, స్నిగ్ధ, విజయలక్ష్మి, కృష్ణకుమారి, హెల్త్ అసిస్టెంట్ సత్యం, వార్డు అధికారులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ డాక్టర్లు సంధ్యారాణి, హిమబిందు, ఫర్హానుద్దీన్, చందన ఆధ్వర్యంలో అబాది జమ్మికుంట, కృష్ణా కాలనీ, వావిలాలలో వైద్య శిబిరాలు, వరల్డ్ ఎన్విరాన్‌మెంట్, హెల్త్ డే నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ అరుణ, రత్నకుమారి, రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు నరేందర్, ఏఎన్‌ఎంలు సరళ, సజీదా పర్వీన్, రమ, వాణిశ్రీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నేరువరం: స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అధికారులు గన్నేరువరంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ సిబ్బందికి వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే డ్రెస్సు కోడ్, షూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో పారిశుధ్య సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం హెల్త్ మానిటరింగ్ బుక్స్, సేఫ్టీకిట్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్మికులతో పాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశావర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించడం, కాలుష్యనియంత్రణకు పాటుపడాలని వైద్యాధికారి శ్రావణ్ సూచించారు. అనంతరం ఆరోగ్యమహిళా క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సురేశ్, శ్వేత, సనా తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న హెచ్‌ఎంలు

హుజూరాబాద్: మండల విద్యాధికారిగా భూపతి శ్రీనివాస్ గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంఎస్‌వో, గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా సింగాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను ప్రభుత్వం ఎంఈవోగా నియమించింది. హెచ్‌ఎంలు ఆయనను కలసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

శంకరపట్నం: శంకరపట్నం ఎంఈవోగా తాడికల్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మంత్రి లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఈవోను కార్యాలయం సిబ్బంది సన్మానించారు.

ఇల్లందకుంట: ఇల్లందకుంట ఎంఈవోగా రాములు బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని ఆయా పాఠశాలల హెచ్‌ఎం, టీచర్లు సన్మానించారు.

జమ్మికుంట: జమ్మికుంట ఎంఈవోగా మంతెన హేమలత బాధ్యతలు స్వీకరించారు. ఎస్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడు రజాక్‌పాషా, ప్రధాన కార్యదర్శి పురుషోత్తంమూర్తి, శ్యామ్‌కుమార్, రాజమౌళి, రఘు, నాగరాజు, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

హిందీ పండిట్‌కు సన్మానం


శారదను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శంకరపట్నం: హిందీభాషా గొప్పదనం, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్న హిందీ పండిట్ శారదను ఉపాధ్యాయులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం షూ పంపిణీ చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామడుగు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో పీజీటీ ఇంగ్లిష్ బోధించుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాగరాజ్ ప్రకటనలో తెలిపారు. గంటల ప్రాతిపదికన వేతనం అందజేయడం జరుగుతుందని, ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ చేసిన వారు 30వ తేదీన ఉదయం పది గంటలకు ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

ఎన్‌ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

జమ్మికుంట: ఎన్‌ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్‌చౌదరిని ఢిల్లీలో గురువారం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్, జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎలక్షన్ క్యాంపెయిన్‌లో పాల్గొని అక్కడి తెలుగు విద్యార్థులను కలిసి ఎన్‌ఎస్‌యూఐని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పల్నాటి అభిలాశ్, నాయకులు సమీర్, ఫహద్, రాజేశ్, అరవింద్, అవినాశ్, అజయ్,అశోక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.


ఢిల్లీ యూనివర్సిటీ వద్ద ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

రోడ్డు బాగుచేయాలని వినతి

తిమ్మాపూర్: వర్షాలతో ధ్వంసమైన రోడ్డును బాగు చేయాలని మన్నెంపల్లి పంచాయతీ పరిధి పొగాకులపల్లె రైతులు గురువారం తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. పొగాకులపల్లె నుంచి రామకృష్ణకాలనీకి వెళ్లే మట్టి రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయని, పొలాల వద్దకు ఎరువులు, కూలీలను తీసుకెళ్లడానికి అవస్థలు పడుతున్నామని విన్నవించారు. వరికోతలు, ధాన్యం తరలింపు నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల దృష్ట్యా మరమ్మతులైనా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతులు జగదీశ్వరాచారి, అంజయ్య, శ్రీనివాస్, మల్లయ్య, రమేష్, అనిల్, సంతోష్, రాజయ్య పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

సంక్షిప్త వార్తలు

✦ నేడు కాలువ పనులు ప్రారంభం
చొప్పదండి: మోతె కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గుమ్లాపూర్‌లోని వేంకటేశ్వరస్వామి గుట్ట వద్ద శుక్రవారం ఎమ్మెల్యే పనులు ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

✦ బతుకమ్మ ఏర్పాట్లు షురు
గన్నేరువరం: గన్నేరువరం పెద్ద చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తొలగించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చెట్లను తొలగిస్తున్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి తెలిపారు.

✦ ఇసుక లారీ పట్టివేత
జమ్మికుంట: మానేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా గస్తీ పోలీసులు మండలంలోని శంభునిపల్లి గ్రామం వద్ద పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేక పోవడంతో లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ రవితెలిపారు.

✦ ఆర్థికసాయం అందజేత
చొప్పదండి: పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సమీపంలో నివాసం ఉంటున్న బుర్ర రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం గంగాధర మండలం మల్లాపూర్‌కు చెందిన సామాజిక వేత్త తూడి లచ్చన్న రూ. పదివేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు.

ధర్మరాజుపల్లి గ్రామంలో..
హుజూరాబాద్‌రూరల్: మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో దహన సంస్కారాలకు డబ్బులు లేక ఇబ్బందిపడిన కథనం వార్తా పత్రికల్లో ప్రచురితం కావడంతో ఏసీపీ శ్రీనివాస్‌జీ స్పందించారు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిత్యావసర సరుకులు, ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

✦ సన్మాన సభకు తరలిరావాలి
గన్నేరువరం: ఆర్‌బీవీఆర్‌ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి 29న కరీంనగర్‌లో సన్మానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల రెడ్డి సంఘం నాయకులు తెలిపారు. గురువారం మండలంలోని గుండ్లపల్లిలో సన్మాన సభ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

✦ కారుణ్య నియామకాలు చేపట్టాలి
గన్నేరువరం: కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరుతూ చనిపోయిన వీఆర్‌ఏ వారసుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అనవేని మల్లేశం తహసీల్దార్ నరేందర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.

✦ సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత
గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన కాల్వ మల్లయ్యకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మల్లయ్యకు చెక్కు అందజేశారు.

✦ హెచ్‌ఎం, విద్యార్థులకు అవగాహన
మానకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో గురువారం పశువైద్య,అటవీ అధికారులు మండలంలోని వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యార్థులకు వీధి కుక్కలు, కోతులు దాడి చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో టీకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.
శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో పశువైద్యాధికారులు విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

✦ జాగ్రత్తగా ఉండాలి
చిగురుమామిడి: వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ట్రాన్స్‌కో డీఈఈ(టెక్నికల్) పోటు విజేందర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని గాగిరెడ్డిపల్లి, రేకొండ, తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామాల్లో విద్యుత్ వినియోగంపై రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.

✦ కార్యదర్శుల నిరసన
చిగురుమామిడి: మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లాలో సస్పెన్షన్‌కు గురైన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

✦ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి
వీణవంక: మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన సతీశ్ (36) వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ బుధవారం రాత్రి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతిచెందాడు.

✦ గునుకుల కొండాపూర్‌లో ఒకరికి డెంగీ
గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్‌లో ఓ మహిళ డెంగీ బారిన పడింది. జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు బుధవారం కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గురువారం వైద్యులు డెంగీగా గుర్తించి చికిత్స అందిస్తున్నారు.

✦ నీరు నిల్వకుండా చూడాలి
శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లిలో భారీ వర్షానికి సీసీరోడ్డుపై వర్షంనీరు నిలిచి చిన్న కుంటను తలపిస్తోంది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం నీరు నిల్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

✦ మహిళను కాపాడిన ఫైర్ సిబ్బంది
హుజూరాబాద్‌రూరల్: బావిలో దూకిన మహిళను ఫైర్ సిబ్బంది రక్షించిన సంఘటన మండలంలోని సిర్సపల్లి గ్రామంలో గురువారం చేటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు..మతిస్థిమితం లేని మన్నాల శారధ బావిలో దూకడంతో స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని బావిలో నుంచి మహిళను సురక్షితంగా బయటికి తీశారు. ఫైర్ సిబ్బంది శ్రీనివాస్, ప్రభాకర్, సందీప్, అనిల్ కుమార్, శివారెడ్డికి గ్రామస్తులు అభినందించారు.

